RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 221 | సోమవారం 10 - 03 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## సిరియాలో మళ్లీ హింస

## రెండు రోజుల్లో 1000 మందికి పైగా మృతి



2లో

సిరియాలో అసద్ మద్దతుదారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు

వీరిలో 750 మంది పౌరులు, 125 మంది భద్రతాదళాలు,

ఢిల్లి : సిరియాలో గత 2 రోజులుగా మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ మద్దతుదారులు, ప్రభుత్వ భద్రతా దళాల మధ్య జరిగిన ఘర్షణల్లో వెయ్యి మందికి పైగా మృతి చెందారు. వీరిలో 750 మంది పౌరులు, 125 మంది భద్రతాదళాలు, 148 మంది అసద్ మద్దతుదారులు ఉన్నట్టు ఓ వార్ మానిటరింగ్ గ్రూప్ తెలిపింది. ఇది సిరియా అంతర్యుద్ధం మొదలైన తర్వాత అత్యంత ఘోరమైన ఘటనగా పేర్కొంది.

## చివరి క్షణంలో తెరమీదకు బీజేపి ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయింపు?

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో తెరమీదకు బీజేపీ - బీజేపీకి సీటు ఇచ్చినందున ఈసారి కుదరడం లేదని పలువురికి ఫోన్లు

అమరావతి: ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయిస్తూ టీడీపీ నిర్ణయం తీసుకుంది. మొత్తం 5 స్థానాలకుగానూ ఇప్పటికే జనసేనకు ఒక సీటు కేటాయించగా చివరి నిమిషంలో బీజేపీ పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో ఆ పార్టీకి ఒక సీటు కేటాయించినట్టు తెలుస్తోంది. ఈసారి బీజేపీకి సీటు ఇచ్చినందున సర్దుబాటు చేయలేకపోతున్నామని, 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడుతున్నందున అప్పుడు అవకాశం కల్పిస్తామని



2లో

## కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే

## గత ప్రభుత్వం నివాళులు కూడా అర్పించలేదు

- రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం పద్మశాలీలకు అండగా ఉంటుందని హామీ
- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన పదవిని సైతం త్యాగం చేశారని తెలంగాణ సీఎం
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించి బలహీనవర్గాల లెక్క తేల్చామని,



2లో

ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన పదవిని సైతం త్యాగం చేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. అఖిలభారత పద్మశాలి మహాసభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం కనీసం నివాళులు కూడా అర్పించకపోవడాన్ని పద్మశాలి సమాజం మరిచిపోలేదని రేవంత్ వ్యాఖ్యానించారు తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆలే నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే, ధృతరాష్ట్ర కౌగిలితో కేసీఆర్ ఆయణ్ని ఖతం చేశారని విమర్శించారు. మిగతా..2లో

## తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదు



2

- ★ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ
- ★ ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- ★ కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

హైదరాబాద్ : నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా..2లో

## 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

- బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయం
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం
- పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.



2లో

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 12 (12)న ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధ్యక్షుడు , ప్రధాన ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభ పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 1గంటకు సమావేశం జరగనుంది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని


## మహిళా దినోత్సవ సభలో

## రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

- పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్దాలు చెప్పారన్న హరీశ్ రావు
- మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్: మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా మిగతా..2లో



2

## మహిళలు ధైర్యంగా ఉండాలి..

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని హెూంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో ఇవాళ (ఆదివారం) ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా మెడికల్ కాలేజ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హెూం మంత్రి అనిత హాజరయ్యారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, అధికారులు పాల్గొన్నారు.

## ట్రంప్ ఒత్తిడి వల్ల కాదు - వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్‌ల తగ్గింపు'

-సుంకాలు తగ్గించింది ట్రంప్ ఒత్తిడి వల్ల కాదు

- వాణిజ్య సంబంధాల బలోపేతానికే- స్పష్టం చేసిన భారత్!

ఢిల్లి: : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడితో సుంకాల తగ్గింపు నిర్ణయం తీసుకోలేదని భారత వాణిజ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు స్పష్టంచేశారు.



2లో

## క్షేత్రస్థాయిలో విద్యారంగం

## బలోపేతానికి ప్రభుత్వం కృషి

బాపట్ల జిల్లా: మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి ప్రభుత్వ కళాశాలలు అవసరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇవాళ(ఆదివారం) రేపల్లెలో ప్రభుత్వ నూతన పాలిటెక్నిక్ కళాశాల భవనాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మాటిచ్చారు. అవసరమైతే సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రతి క్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సమన్వయం కోసం పేరేంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారని చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం బుక్స్, దుస్తులు, షూస్, బ్యాగులు అన్నీ ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో కీలక దశలో ఉన్న పాలిటెక్నిట్ విద్యార్థులు ఇప్పుడే తమ జీవితానికంటూ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని సూచించారు.లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ విద్యా రంగానికి సీఎం అవసరమైన నిధులను కేటాయి స్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.



## దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టం

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని నారా లోకేష్

కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణ అని మంత్రి నారా

ఒక్క రోజులోనే 105 అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.



అమరావతి: నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇవాళ(ఆదివారం) ఒక్క రోజే 105 అభివృద్ధి కార్యక్రమాలకు (105 శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తులో చేపట్టడంపై మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. శ్రీధర్ రెడ్డి ఒకే రోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని నారా లోకేష్ తెలిపారు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టమని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

కాగా.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కొత్త వరవడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సృష్టించారు. ఒక్క రోజులోనే 105 అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. దేశ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించే పనిలో ఎమ్మెల్యే కోటం రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్ రెడ్డి ఉన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో 105 అభివృద్ధి పనులకు కోటంరెడ్డి సోదరులు శంకుస్థాపనలు చేస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఒక్క రోజులో 105 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మిగతా..2లో

## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

మొదటి పేజి తరువాయి

గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

## మహిళలు ధైర్యంగా ఉండాలి..

మొదటి పేజి తరువాయి

మహిళా దినోత్సవం సందర్భంగా నర్సులతో కలిసి హోం మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. మహిళలు ఎప్పుడు మహారాణులేనని చెప్పారు. రోగులను నర్సులు ఎప్పుడు అమ్మలా చూసుకుంటారని అన్నారు. మహిళలు లేకపోతే పురుషులు లేరని హోం మంత్రి అనిత చెప్పుకొచ్చారు. మహిళ జీతం ఆశించకుండా తల్లిలాగా పని చేస్తుందన్నారు. గతంలో మహిళా సాధికారత కోసం మహిళలు పోరాటాలు చేశారని చెప్పారు. ప్రస్తుతం పురుషులు కన్నా మహిళలే ఎక్కువ అని తెలిపారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని చెప్పారు. ఆడపిల్లలతో పాటు మగ పిల్లలను కూడా భద్రతగా,బాధ్యతగా పెంచాలని హోం మంత్రి అనిత సూచించారు. ఒక వైపు ఉద్యోగం, మరోవైపు ఇంటిని చూసుకుంటూ విజయవంతంగా మహిళలు ముందుకు వెళ్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని చెప్పారు. తమ తమ వృత్తుల్లో మహిళలు ధైర్యంగా ఉండాలని అన్నారు. నర్సుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. కేజీహెచ్‌లో ప్రతీ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శక్తి యాప్‌ను మహిళలు వినియోగించుకోవాలని హోం మంత్రి అనిత సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే గత ప్రభుత్వం నివాళులు కూడా అర్పించలేదు

మొదటి పేజి తరువాయి

కేంద్రంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని ఏర్పాటు చేసి, దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామని అన్నారు. అలాగే ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ఈ వేదికగా ప్రకటించారు. ఆ బాధ్యతను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు అప్పగించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ. 600 కోట్ల విలువైన కోటి 30 లక్షల చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇచ్చి చేనేతను ఆదుకుంటున్నామని చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించి బలహీనవర్గాల లెక్క తేల్చామని, ఇది ఇష్టం లేని వారు లెక్కలు తప్పని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బలహీన వర్గాల హక్కులను కాలరాసి వారి గొంతులను నులిమేసే కుట్ర జరుగుతోందని చెప్పారు. కేసీఆర్ లెక్కలో ఉన్నత కులాలు 21 శాతం అయితే, తమ లెక్కలో ఉన్నత కులాలు 15.28 శాతం మాత్రమే అని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోందని హెచ్చరించారు. కోటి రూపాయలతో షోలాపూర్‌లో పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తామని, ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం పద్మశాలీలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో రైతులతో పాటు నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లోని స్త్రీలకు రెండు చీరల చొప్పు ఇస్తామని వెల్లడించారు. నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## చదవండి.. చదివించండి

అనంతపురం క్లాక్‌టవర్, : మహిళలు బాగా చదువుకోవాలని, తమ పిల్లలను బాగా చదివించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. కృషి, పట్టుదలతో సాధన చేసి ఎంచుకున్న రంగాలలో ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు. జేఎన్‌టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాల నియంత్రణ, మహిళల ఆరోగ్యాన్ని కాపాడటాన్ని సవాలుగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళల జోలికి వస్తే ఉపేక్షించవద్దని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పలుమార్లు సూచించారని, ఆ దిశగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.చంద్రబాబు ఆదర్శం: పరిటాల సునీత తన భర్త పరిటాల రవీంద్రను పొట్టనపెట్టుకున్న దుర్మార్గుల నుంచి తన పిల్లలను కాపాడుకునేందుకు ఎక్కడికైనా వెళ్ళిపోవాలని ఒక మహిళగా నిర్ణయించుకున్నానని, కానీ చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాలలో నిలబడగలిగానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తనకు చంద్రబాబు పెద్దన్నగా వెన్నంటి నిలిచారని, వంటింటికి పరిమితమైన తనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి గెలిపించి, మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. మహిళల ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత సాధన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆశా, అంగనవాడీలతో పాటు మహిళా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు వరాలు కురిపించారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.20లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు పంపిణీ చేయనున్నారని తెలిపారు. క్యాన్సర్‌తో ఏ ఒక్క మహిళా మరణించకూడదని, ఆ దిశగా రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియా, సెల్‌ఫోన్లతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహిళలను గౌరవించే ప్రభుత్వం: బండారు శ్రావణిశ్రీ మహిళలను గౌరవించే ప్రభుత్వంలో ఉండటం తనకు స్ఫూర్తి కలిగిస్తోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మహిళా పక్షపాతిగా సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నారని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను చంద్రబాబు కల్పిస్తున్నారని అన్నారు. చంద్రబాబు విజన తనకు స్ఫూర్తి అని అన్నారు. ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని కోరారు.మహిళా పక్షపాతి చంద్రబాబు: అంబికా డ్వాక్రా సంఘాల సృష్టికర్త సీఎం చంద్రబాబు అని, ఆయన మహిళా పక్షపాతి అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. మహిళను దేవతగా భావించి, గౌరవించే దేశంలో జన్మించడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. మహిళామూర్తుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని చంద్రబాబు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీ మేరకు త్వరలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. మహిళా శక్తి గొప్పది: గిరిజమ్మ ప్రపంచంలో మహిళాశక్తి అత్యంత గొప్పదని జడ్పీ చైర్‌పర్సన బోయ గిరిజమ్మ అన్నారు. తాను మహిళను అయినందుకు ఎంతో గర్విస్తున్నానని అన్నారు. విమానాలు, రైళ్ళు, సముద్రాల్లో స్టీమర్లు నడిపే స్థాయికి మహిళలు ఎదిగారని, రాకెట్లు ప్రయోగించే శాస్త్రవేత్తలుగా రాణిస్తున్నారని అన్నారు. మహిళలు, విద్యార్థినుల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. మహిళల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కాపాడాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులు నియంత్రణకు చట్టాలను మరింత కఠినత రం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అలరించిన వేడుకలు మహిళా దినోత్సవంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, మహిళల ఆత్మరక్షణ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. శాఖల స్టాల్స్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.101.13 కోట్లు, పీఎంఏజేఏవై కింద రూ.1.07 కోట్లు, స్త్రీనిధి కింద రూ.12.78 కోట్లు, ముద్ర రుణాలు రూ.3.60 కోట్లు, మెప్మా సం ఘాలకు రూ.17.76 కోట్లు, హ్యాండ్‌లూమ్ కింద రూ.12.75 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన పూల నాగరాజు, ప్రశాంతి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుశీలమ్మ, ఎస్సీ కార్పొరేషన డైరెక్టర్ కమలమ్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఆర్వో మలోల, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణా రెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, జేఎనటీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, తహసీల్దారు హరికుమార్, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీఆర్‌డీఏ-వెలుగు పీడీ ఈశ్వరయ్య, జిల్లా సహకార శాఖ అధికారి అరుణకుమారి, హౌసింగ్ పీడీ శైలజ, డీఎంహెచఓ ఈబీ దేవి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాధిక, ఎల్‌డీఓ నర్సింగారావు, సమగ్రశిక్ష ఏపీసీ శైలజ, బీసీ కార్పొరేషన ఈడీ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు. జాతి మనుగడకు స్త్రీ, పురుష సమానత్వం ముఖ్యమని జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్ అన్నారు. నగరంలోని జిల్లా కోర్టులో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్, కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం ఎలా ఆవిర్భవించిందనేది వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

# 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ స్పష్టం చేశారు.

కొత్త వరవడిని సృష్టించిన ఎమ్మెల్యే కోటం రెడ్డి

కాగా 12వ తేదీ నుంచి 27వ తేదీవరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకాగానే గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు (గురువారం) రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. అయితే బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు.. పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా బడ్జెట్ సమావేశాల వేళ బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని తెలియవచ్చింది. ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు తాజాగా ఎమ్మెల్సీకి సంబంధించి అభ్యర్థి ఎంపిక, ఏప్రిల్ 27న బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం, అలాగే బడ్జెట్ సమావేశాలపై కూడా చర్చించారు. ఏప్రిల్ 27న జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చకు వచ్చింది. రెండు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కూడగట్టేలా బీఆర్‌ఎస్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అలాగే



బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 నాటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెట్టబోతోంది. దీంతో సిల్వర్‌జూబ్లీ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు.ఇందులో భాగంగానే హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహించాలని ఆయన ఆలోచిస్లున్నట్లు సమాచారం. అలాగే ఏప్రిల్ 10న బీఆర్‌ఎస్ ప్రతినిధుల సభ హైదరాబాద్ వేదికగా జరుగుతుందని గతంలో కేటీఆర్ ప్రకటించారు.గత పదేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్‌ఎస్ సంస్థాగతంగా అంత బలంగా లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయ డంతో పాటు అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్న కేసీఆర్.. కొత్తగా కమిటీలు వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### ట్రంప్ ఒత్తిడి వల్ల కాదు- వాణిజ్య సంబంధాల

# బలోపేతానికే టారిఫ్‌ల తగ్గింపు’

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి చెందిన దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా వాణిజ్య బంధాన్ని పటిష్టం చేసుకునేందుకే గణనీయంగా సుంకాలను భారత్ తగ్గిస్తున్నట్లు తెలిపారు. అధిక సుంకాల అంశాన్ని తాను బహిర్గతం చేయడం వల్లే, భారత్ సుంకాలను తగ్గించడానికి అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపునకు చర్యలు తీసుకున్నమాట నిజమే, కానీ ట్రంప్ ఒత్తిడి వల్ల తాము ఈ నిర్ణయం తీసుకోలేదని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి. “గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలోనే, భారత్ వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై సుంకాలను తగ్గించింది. ప్రస్తుతం ఐరోపా సమాఖ్య, యూకేతో కూడా పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు వీటిని తగ్గించాలని భారత్ నిర్ణయం తీసుకుంది. అంతే కానీ, అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల అమలుకు సమయం దగ్గరపడుతున్నందుకు కాదు” అని భారత అధికారులు చెప్పినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

టారిఫ్ తగ్గింపు?

నివేదికల ప్రకారం, వ్యవసాయ ఉత్పత్తులు మినహా దాదాపు అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు



చేరుకుంది. కాగా 2030 నాటికి దీనిని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో ఇండియాకు ముందుకు వెళ్తోంది. గత నెల ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో 2025 చివరి నాటికి ఇరుదేశాల మధ్య పరస్పరం ప్రయోజనకరమైన బహుళ రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) తొలిదశపై చర్చలు జరపడానికి డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఇందులో భాగంగానే మరిన్ని వస్తువులకు మార్కెట్‌ను తెరవడం, టారిఫ్ అడ్డంకులను తొలగించడానికి ఇరుదేశాల నేతలు ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు హెచ్చరించిన విషయం తెలిసిందే. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణిస్తూ, తమ వస్తువులపై భారీగా టారిఫ్‌లు విధిస్తోందని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనాలపై విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బీటీఏ కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని స్పష్టం చేసింది.

## సిరియాలో మళ్లీ హింస- రెండు రోజుల్లో 1000 మందికి పైగా మృతి

మొదటి పేజి తరువాయి

అంతర్యుద్ధం

మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ మద్దతుదారులు గురువారం జాబ్లే నగరంలో భద్రతా సిబ్బందిని మట్టుబెట్టారు. ఇది ఘర్షణలకు దారి తీసింది. శుక్రవారం నుంచి సున్ని ముస్లింలకు చెందిన ప్రభుత్వ మద్దతుదారులు భారీ స్థాయిలో అసద్ తెగకు చెందిన అలావైట్లు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు దిగాయి. ఈ క్రమంలో వారి ఇళ్లను దోచుకొని, కార్లను సైతం ఎత్తుకెళ్లారని స్థానికులు తెలిపారు. ఆ తర్వాత ఇళ్లకు నిప్పు పెట్టినట్లు చెబుతున్నారు. ఈ దాడులు నుంచి తప్పించుకోవడానికి దగ్గరలోని పర్వత ప్రాంతాలకు ప్రజలు పరుగులు తీసినట్లు తెలిపారు. ఆ సమయంలో గుర్తింపు కార్డుల్లోని వివరాలు చూసి దొరికిన అలావైట్ తెగ వారిని చంపినట్లు చెప్పారు. బనియాస్ వీధుల్లో సగంకాలిన మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయని స్థానికులు చెప్పారు. వాటిని తీసుకునేందుకు కూడా ఎవ్వరూ సాహసం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల్లో మృతిచెందిన ఐదుగురు సిరియన్ దళాలకు శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. దీనికి చాలా మంది ప్రజలు హాజరయ్యారు.

### అసద్ మద్దతుగా రక్తపాతం

గతేడాది డిసెంబర్‌లో తిరుగుబాటుదారులు మెరుపువేగంతో సిరియాను ఆక్రమించారు. ఈ క్రమంలో అసద్ తన కుటుంబంతో సహా రష్యాకు పారిపోయారు. తిరుగుబాటుదారులు డమాస్కస్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ అసద్ మద్దతుదారులు దాడులు చేయగా, సున్ని ముస్లింలకు చెందిన ప్రభుత్వ మద్దతుదారులు ప్రతీకారంగా నేరమేధం చేసినట్లు బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్



తెలిపింది. ఈ దాడుల్లో వెయ్యిమందికి పైగా మంది మృతి చెందినట్లు తెలిపింది. వీరిలో ప్రభుత్వ భద్రతా బలగాలకు చెందిన 125మంది, అసద్‌కు మద్దతుగా పోరాడిన 148 మంది ప్రాణాలు కోల్పోయారు. తీరప్రాంత నగరం లటాకియా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు సదుపాయాన్ని సైతం నిలివేసినట్లు పేర్కొంది.

నరమేథం

సిరియా అంతర్యుద్ధం మొదలైన తర్వాత ఈ దాడులు అత్యంత ఘోరమైన నేరమేథమని అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ చీఫ్ రమీ అబ్దుర్ రెహమన్ వ్యాఖ్యనించారు. ఈ దాడుల వివరాలు చెప్పడానికి స్థానికులు సైతం భయం పడుతున్నట్లు వెల్లడించారు. సిరియా మారణకాండలో మృతుల సంఖ్యను తారుమారు చేశారన్న అబ్దుర్ తమ అంచనాకు మించి పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు బనియాస్ సహా అలావైట్లు నివసిస్తున్న పలు ప్రాంతాలను అసద్ మద్దతుదారుల నుంచి విడిపించి తమ అదుపులోకి తీసుకున్నట్లు సిరియా ప్రభుత్వం వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతలు చక్కబెట్టడానికి ప్రధాన రహదారులు మూసివేసినట్లు తెలిపింది. తీర ప్రాంతాల్లో ఆంక్షాలు విధించినట్లు పేర్కొంది. సిరియాలో చెలరేగిన హింసపై పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. పౌరులపై జరిగిన నేరమేధాన్ని ఫ్రాన్స్ ఖండించింది. వీలైనంత త్వరగా అక్కడి పరిస్థితులను చక్కదిద్దాలని సిరియా ప్రభుత్వాన్ని కోరింది.


## చివరి క్షణంలో తెరమీదకు బీజేపి - ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయింపు?

మొదటి పేజి తరువాయి

ఆశావహులకు పార్టీ పెద్దలు సర్ది చెబుతున్నారు. ఈ మేరకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్‌కు అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో చోటు కోసం తెలుగుదేశం పార్టీలో ఆశావహులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. రేపటితో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఆఖరి ప్రయత్నాలు చేశారు. అమరావతిలోనే మకాం వేసిన ఆశావాహులు ఆఖరి నిమిషంలో ఇబ్బంది పడకుండా ముందే నామినేషన్?కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే చంద్రబాబు, లోకేశ్?ని కలిసి తమ అనుకూలతలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది.

ఒకేసారి 105 అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి- అభినందించిన లోకేశ్

ప్రముఖంగా వినిపిస్తున్న పేర్లు: టీడీపీ ఎమ్మెల్సీలు యనమల రామకృష్ణుడు, అశోక్‌బాబు, బీటీ నాయుడు, దువ్వారపు



రామారావుల పదవీ కాలం ఈ నెల 29తో ముగుస్తోంది. జంగా కృష్ణమూర్తి సార్వత్రిక ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. 2024 మే 15 నుంచి ఆ స్థానం ఖాళీగా ఉంది. ఈ 5 స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. వీరిలో అశోక్‌బాబు, బీటీ నాయుడు, దువ్వారపు రామారావు, జంగా కృష్ణమూర్తి తమకు మళ్లీ అవకాశమివ్వమని కోరుతున్నారు. ఇంకా ఆశావహుల్లో దేవినేని ఉమామహేశ్వరరావు, వంగవీటి రాధా, ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం), కొమ్మాలపాటి శ్రీధర్, బీదా రవిచంద్ర, కేఎస్ జవహర్, బుద్ధా వెంకన్న, మోపిదేవి వెంకటరమణ, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం, మల్లెల లింగారెడ్డి, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, పరసా రత్నం, ఏఎస్ రామకృష్ణ, మంతెన సత్యనారాయణరాజు, రుద్రరాజు పద్మరాజు, మహ్మద్ నజీర్, నాగుల్‌మీరా తదితరులున్నారు. గత ఎన్నికల్లో టికెట్లు త్యాగం చేసినవారిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

# మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అసాంఘిక కార్యక్రమాలు, మందు సీసాల దర్శనం

**సమయపాలన పాటించని ప్రభుత్వ డాక్టర్లు పర్యవేక్షణ చేయని ఆసుపత్రి సూపర్డెంట్ ను , సూపర్వైజింగ్ చేయని హెల్త్ ఇన్ స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్**

**బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు**



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మార్చి 09 :** ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రతినిత్యం రోగులతో కిటకిటలాడే ప్రదేశంలో బీరు సీసాలతో మందు బాటిల్లతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆసుపత్రికి వెళ్ళగానే హాస్పిటల్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ వద్దగల చెత్తబుట్టలలో బీరు సీసాలు దర్శనమిచ్చాయి. నిత్యం రోగులతో కిటకిటలాడే ఆసుపత్రులో పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రదేశాలలో మందు సీసాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో గతంలో కూడా ఆసుపత్రి సూపరిండెండెంట్ దృష్టికి వెల్లిన కూడా పట్టించుకోవడం లేదు. హెల్త్ ఇన్స్పెక్టర్ ఎటువంటి సూపర్వైసింగ్ చేయడం లేదని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించకుండా రోగులకు అందుబాటులో ఉండకుండా కేవలం తమ హాజరు వేసుకోవడం కోసమే బయోమెట్రిక్ లో హాజరు వేసుకుని తిరిగి తమ తమ ప్రైవేటు క్లినిక్లలో వెళ్లిపోతున్నారని అన్నారు. వారు కేవలం తమకు రావాల్సిన నెల జీతం వస్తే చాలని అనుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై కూడా గతంలో చాలా సార్లుగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ ఆసుపత్రి సూపరిండెంట్ కు మరియు జిల్లా కలెక్టర్ కు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నీ పర్యవేక్షణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పదుల సంఖ్యలో వినతి పత్రం అందజేసిన కూడా ఎటువంటి పర్యవేక్షణలు చేయడం లేదు. గతంలో తప్పు చేసిన, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇంకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో రోగులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ మరియు ఎటువంటి పర్యవేక్షణలు చేయని ఆసుపత్రి సూపరిండెంట్ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు 1000 మందితోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ధరావత్ హాతిరాం నాయక్ పాల్గొన్నారు.

# పట్టణాలకు దీటుగా పల్లెలో విస్తరిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు

## ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**శాలిగౌరారం,తెలంగాణ సేన :** ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన లయన్స్ క్లబ్ సేవలు నేడు గ్రామీణా ప్రాంతాల్లో విస్తరించి వైద్య సేవలు అందించడం లో ఎంతో కృషి చేస్తున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి సహకారం తో శాలిగౌరారం గ్రామ పంచాయితీ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కంటి వైద్య శిబిరం ను ప్రారంభించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు వైద్య సేవలే పరిమితం కాకుండా ప్రజలకు, విద్యార్థులకు, మహిళలకు సంబధించిన సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.వివిధ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నరన్నారు.లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాలిగౌరారం ప్రాజెక్టు అభివృద్ధికి, రోడ్ల మరమ్మత్తుల కు, అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కలిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ వైద్య శిబిరం లో దాదాపు 300 మందికి కంటి పరీక్షలు చేసి మందులు, అద్దాలు పంపిణి చేశారు. 50 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించి మొదటి విడతగా 20 మందిని ఆపరేషన్ చేయడానికి సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సు లో తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్,సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వుప్పల రాజేంద్రప్రసాద్,క్లబ్ రీజన్ ఛైర్మెన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జోన్ ఛైర్మెన్ రవీందర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మెన్, దాత చాడ రమేష్ చందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా, క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్లు దేవరశెట్టి




శ్రీనివాస్, ఎర్ర శంభు లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్,చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, పాస్ట్ ప్రసిడెంట్ మారం వేణుగోపాల్ రెడ్డి,క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డెంకల సత్యనారాయణ,మారోజు వెంకటాచారి, కోశాధికారి వల్లకొండ బిక్షం,సభ్యులు సీఎం రెడ్డి, రామడుగు వెంకటరామ శర్మ,నిమ్మల వీరస్వామి, మురారిశెట్టి కరుణాకర్,జోగు శ్రీనివాస్,గందూరి విజయ,కప్పల శ్రీకాంత్, గుండు పరమేష్,కంటి ఆసుపత్రి ఇంచార్జ్ బాణాల విరేంద్రాచారి, కంటి డాక్టర్ బంగారు స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్గా సంజయ్ గుప్తా నియామకం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లయన్ సంజయ్ గుప్త లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డీ 2025 - 2026 సంవత్సరానికి సిద్దిపేట జిల్లా రిజియన్ చైర్మన్ గా నియామకమయ్యారు ఆదివారం గజ్వేల్ లో లయన్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా నాకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తామని, నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని అన్నారు, సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, ప్రతి ఒక్కరు సేవానిరతి కలిగి ఉండాలని అన్నారు.

## అట్టహాసంగా పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం




**తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ మండలం సంగాపూర్ గ్రామంలో ఆదివారం జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం అట్టహాసంగా కొనసాగింది. 1988-2021 బ్యాచ్ లకు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలవడంతో వారి అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు ప్రస్తుతం వారు ఉంటున్న హోదాలను వేదిక ద్వారా పరిచయం చేశారు చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు అలింగనాలు చేసుకున్నారు పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మహా సమ్మేళనాన్ని పురస్కరించుకొని పాలిటెక్నిక్ కళాశాలలో అప్పటి రోజుల్లో పనిచేసిన ప్రిన్సిపాల్ తో పాటు లెక్చరర్స్ ను పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించారు పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని విజయవంతం కావడం పట్ల ప్రోగ్రాం కన్వీనర్ మ్యాజిక్ భాస్కర్ మీడియా కోఆర్డినేటర్ జంగం బాల ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు సమ్మేళనానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కోతల సీఎం....!!!

**మహిళలకు చేసింది ఎడతెగని వంచనే**

**మాజీ మంత్రి - హరీష్ రావు హైదరాబాద్**



**తెలంగాణ సేన న్యూస్ :** మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఏడాదిన్నర పాలనలో మహిళలకు చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే అనీ, మహిళలను కనీసం లక్షాధికారులుగా చేయని చేతగాని సర్కారు కాంగ్రెస్ సర్కార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు రూ.5 వేల కోట్ల వడ్డీ రుణాల బకాయి ఉన్న సర్కారు ఐదేండ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ తీరుతో మహిళలు అప్పులపాలవుతున్నారని చెప్పారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 గ్యారంటీ నెరవేర్చని సర్కారు వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ.37,500 ఎప్పుడు చెల్లిస్తారు? అని ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, ఆరోగ్యలక్ష్మి, ఆరోగ్య మహిళ, పెన్షన్ల పెంపు నిలిపేశారని హరీశ్రావు విమర్శించారు. కడుపుకోతలు మళ్లీ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరాలు పెరిగి మహిళలు అభద్రతకు గురవుతున్నారని చెప్పారు. రూ..20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, 18 ఏండ్లు పైబడిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, కళ్యాణ లక్ష్మికి రూ. లక్షతో పాటు తులం బంగారం, డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాల నిర్మాణం, పుట్టిన ప్రతి బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన బంగారు తల్లి పథకం పునరుద్ధరణ, అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేల వేతనం పెంపు, ఉద్యోగ భద్రత, ఆశావర్కర్లకు వేతనాల పెంపు హామీలను అటకెక్కించారని విమర్శించారు. ఇవేవీ అమలు చేయకుండా నవ్విపోతే నాకేంటి సిగ్గు అన్నట్టు వేడుకలు నిర్వహించారని ఎద్దేవా చేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన సీఐ బండారి కుమార్

**తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లోని చేయూత




ఫౌండేషన్ కార్యాలయం నందున వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ ఏఎస్ఐ అక్బర్ భాష సహకారం తో సీఐ బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద్నీయమని చలివేంద్రం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సిఐ బండరు కుమార్ అన్నారు. చలివేంద్రానికి ఏర్పాటుకు సహకరించిన ఏఎస్ఐ అక్బర్ బాషా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ పంజా శశి కుమార్ ఏఎస్ఐ అక్బర్ బాషా బాలసాని ఆశ్వపతి అన్వర్ సలీం ఖలీల్ పల్నాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



**తెలంగాణ సేన న్యూస్ :** సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఆదివారం మండలంలోని బానాజీ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆది సాయన్న ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సంస్థగతంగా పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అయన చెప్పడం జరిగింది. కార్మికులకు,కర్షకులకు ఏ కష్టం వచ్చినా సిపిఐ పార్టీ వారికి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. అదేవిధంగా యాసంగి సీజన్లో వరి పంట వేసిన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం పట్ల అయన మండిపడ్డారు.అధికారు లు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పండించిన పంటకు సరైన ధర లేక దళారుల వల్ల పొగాకు రైతులు నష్టపోతు న్నారని అయన వాపోయారు. పొగాకు రైతులకు మద్దతు ధర అందేలా అధికారులు చర్యలు తీసుకోని రైతులు నష్టపోకుండా చూడాలని అయన కోరడం జరిగింది.అనంతరం బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముప్పిడి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుగుల జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, శాడ ఎల్లయ్య,శాడ పార్వతమ్మ,కుమారస్వామి, నర్సయ్య,వెంకన్న, ఎల్లయ్య,చాట్ల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మీని కలిసిన టిఎస్ బిబిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

**తెలంగాణ సేన న్యూస్ :** బీసీ కులాలకు మెరుగైన జీవితాన్ని అందించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన సర్వే నిర్వహించారని తెలిపారు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి.ఆదివారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఓ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మిని గౌరవపూర్వకంగా కలిశారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు.ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు బాలలక్ష్మితో ఉద్యమకాలం నాటి నుండి నేటి వరకు బీసీల స్థితిగతులపై చర్చించారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన బిసి కుల గణనపై చర్చించారు.ఈ సందర్భంగా బీసీ కులాలకు,శ్రమనే ఆధారంగా చేసుకుని బతికే వారికి మెరుగైన జీవితాన్ని అందించేందుకు కావాల్సిన చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని బాలలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వాసురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగుట్ట డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ "బస్తి బాట "





**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ నియోజక వర్గం, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో గల కట్టెల మండి, ఇందిరా నగర్ "డి " కాలనీ, ఇందిరా నగర్ "సి" కాలనీ, శేష పహాడ్, ఏరియ లో "బస్తీ బాట " కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమము లో డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సమస్యలు, బోర్ సమస్యలు, ఎలక్ట్రిసిటీ సమస్యలు, రోడ్ల సమస్యలు బస్తీ ప్రజలు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే గాని, కార్పొరేటర్ గాని తమ సమస్యలు పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారు. ఈ యొక్క సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరియు ప్రభుత్వం దృష్టికు తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదం భరత్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, తార్నాక డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు ఈసన్న, మైనార్టీ సీనియర్ నాయకుడు షకీల్ ఖాన్, కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమెర్, అబ్దుల్ నిసార్, ఎస్ శ్రీను, రవి, ఎ సంతోష్ యాదవ్, ఆంటోని, వెంకట్,రాజారాం, యాదుల్ల, అడ్డగుట్ట కమిటీ మెంబర్స్ మంద ప్రభాకర్, హరి, రమేష్, టిప్పు, వి. పోచయ్య, నదీమ్, రేవంత్, ఫహాద్, పహాన్, జబ్బర్, నభి, అడ్డగుట్ట కాంగ్రెస్ మహిళా నాయకులు లక్ష్మీ యాదవ్, చంద్రకళ, వరలక్ష్మి, దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రయులకు 272వ అన్నదాన కార్యక్రమము





**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్ ఫుట్ పాత్ల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి ఆహారం అందిచాము. రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న నిరాశ్రయులను గుర్తించి ఆశ్రయం కలిపించి జీవనోపాధి పొందేలా కుటీరపరిశ్రమలను నెలకొల్పి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా చర్యలు చేపట్టితే నిరాశ్రయులులేని రాష్ట్రంగా మారుతుంది. ఈ 272వ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సేవాసభ్యులు ఆంజనేయులు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక తెలంగాణతోనే సమస్యలు పరిష్కారం

**వికారాబాద్ లో టీపీఎఫ్ మొదటి మహాసభలు**





**వికారాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ వికారాబాద్ జిల్లా మొదటి మహాసభలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మహాసభలకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ కే నాగభూషణం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నయ్య, టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు రమాదేవి, గంగాపురం సత్తయ్య, పిడిఎం చంద్రమౌళి, టీపీఎఫ్ శంకర ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు డిమాండ్ తో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రజలు పోరాడాలని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల సమస్యలు అలానే ఉన్నాయని, పదేళ్ల బిఆర్ఎస్ పాలలో ఈ వర్గం కు న్యాయం జరగలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య తెలంగాణతోనే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యాలరీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం అలివేలు, టిపిఎఫ్ నాయకులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు సింగం సత్తయ్యకు సన్మానం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి లో ఇటీవల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సీనియర్ బీజేపీ నాయకులు సింగం సత్తయ్య కు ఆదివారం మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు ఈ సందర్భంగా సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గా ఎన్నికైన సింగం సత్తయ్య కు చిరు సన్మానం చేయడం జరిగిందని పార్టీకోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని మర్కుక్ మండలంలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు, అందరితో కలిసి మెలిసి ఉంటూ బీజేపీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సింగం సత్తయ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్,అశోక్,ఉప్పరి నరేష్,తాండా స్వామి, పాతూర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పెళ్లి మండపంలో క్రికెట్ మ్యాచ్ లైవ్ షో



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 9 :** క్రికెట్ అభిమానులకు ఆదివారం పండగ రోజుగా మారింది. భారత్, న్యూజిలాండ్ దేశాల జట్ల నడుమ జరిగిన ఉత్కంఠ భరితమైన వన్డే ఫైనల్ మ్యాచ్ చూడడానికి ఇంట్లో నుండి బయటకు జనం వెళ్ళకుండా టీవీల ముందే కూర్చున్నారు. ఆదివారం సికింద్రాబాద్, బన్సీలాల్ పేట్ లో బండారి శ్రీనివాస్ అనే వ్యక్తి తన కుమార్తె వివాహ వేడుక జరుగుతున్న కళ్యాణ మండపంలో తమ బంధుమిత్రుల కోసం క్రికెట్ మ్యాచ్ లైవ్ ప్రసారాన్ని చూడడానికి ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేశారు. దీంతో పెళ్లికి వచ్చిన బంధువులు అటు వధూవరులను ఆశీర్వదించడంతో పాటు తమకు ఇష్టమైన క్రికెట్ మ్యాచ్ కూడా అక్కడే చూస్తూ కూర్చున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశామని శ్రీనివాస్ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజకీయ పోరాటం చేయాలి

**కుల సంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల అభివాదం**



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశ మ్ పొరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షలు ఆధ్వర్యం ముఖ్య అతిధులు గా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ, బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ కుమ్మరి రఘు ముదిరాజ్, పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య, మున్నూరు కాపు రాణా ప్రతాప్, పేరుక సంఘం వక్కల నర్సయ్య, పెట్టెం మల్లికార్జున్ యాదవ, సంఘం మంత్రి గట్టయ్య, సింగర బోయిన సమ్మయ్య యాదవ్ ఏల్పుల బుచ్చన్న యాదవ్, ముస్లిం నాయకులు యాసిన్ లంబాడీ సంఘం బాలాజీ నాయక్, మాదిగ సంఘం నుండి దూడపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్, కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 10 - 03 - 2025

# లోన్ ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్? ఆర్బీఐ ప్రకటన ప్రభావం ఎలా ఉంటుంది

పర్సనల్ ఫైనాన్స్, రెపో రేట్, ఈఎంఐ, లోన్స్పోటో
కీలక వడ్డీ రేట్ల సవరణ ప్రకటన సందర్భంగా పావు శాతం
వడ్డీని తగ్గిస్తున్నట్టు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది.
ఇటీవల బడ్జెట్లో కూడా రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.
దీంతో ముఖ్యంగా ఉద్యోగస్తులకు ఎంతో లబ్ది చేకూరుతుందని చెబుతున్నారు.
మెల్లిగా చతికిలబడుతున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు కేంద్రం ఈ డబుల్ బూస్టర్ డోస్
ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.
పావు శాతం తగ్గింపు చిన్నగా అనిపించినప్పటికీ, ఇది ఇచ్చే మల్టిప్లయర్
ఎఫెక్ట్ మాత్రం దేశ ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా ఉంటుంది.
ఇకపై కూడా వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశాలు ఉన్న తరుణంలో రుణగ్రహీతలకు
ఎంతోకొంత మేలు కచ్చితంగా జరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## వడ్డీ రేట్లు ఎందుకు తగ్గుతాయి?



ఆర్బీఐ గవర్నర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సంజీవ్ మల్హోత్రాకు ఇది మొదటి మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్. ఈ సమావేశంలో ఆయన రెపో రేటును 6.50 నుంచి 6.25 శాతానికి తగ్గించినట్టు వెల్లడించారు.ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులు ఆర్బీఐ దగ్గర తీసుకునే రుణానికి చెల్లించే రేటును రెపో రేటు అంటారు.ఇది చాలా కీలకమైన అంశం. ఇందులో హెచ్చుతగ్గులు బ్యాంకింగ్ రంగంపైన ప్రభావం చూపిస్తాయి. రెపో రేటు పెరిగినప్పుడల్లా వడ్డీ రేట్లు ఎలా పెరుగుతాయో, తగ్గినప్పుడు కూడా ఆ ప్రభావం వడ్డీ రేట్లపై ఉంటుంది.దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు, ద్రవ్యోల్బణం, బ్యాంకుల దగ్గర నగదు లిక్విడిటీ వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మానిటరీ పాలసీ కమిటీలో ఉండే ఆరుగురు సభ్యుల బృందం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించే ఆర్బీఐ గవర్నర్ ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.2023-24 ఆర్థిక ఏడాదిలో 8.2 శాతంగా ఉన్న జీడీపీ వృద్ధి రేటు గత కొన్ని త్రైమాసికాల నుంచి మందగిస్తూ వచ్చింది. 2024-2025 ఏడాదిలో వృద్ధి రేటు కేవలం 6.4 శాతానికి మాత్రమే పరిమితం కావొచ్చొనేది ప్రభుత్వ అంచనా. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి.ద్రవ్యోల్బణం కూడా పెరుగుతూ ఉండడంతో సామాన్యులకు ఊపిరాడని స్థితి నెలకొంది. దీంతో దేశీయంగా ప్రజల కొనుగోలు సామర్థ్యంలో కూడా అనూహ్య మార్పులు వచ్చాయి. ముఖ్యంగా మెట్రో నగరాలు, పట్టణాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతూ వస్తోంది. టూ వీలర్, ఫోర్ వీలర్ అమ్మకాలు, ఎఫ్ఎంసీజీ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, కంపెనీల లాభదాయకత వంటివన్నీ మెల్లిగా ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉందనే సంకేతాలను ఇస్తూ వస్తున్నాయి.అందుకే కేంద్ర బడ్జెట్లో ఐటీ శ్లాబ్స్ రిలీఫ్ ప్రకటిస్తే, ఆర్బీఐ ఇప్పుడు వడ్డీ రేట్లలో కోత విధించడంతో ప్రభుత్వ నిర్ణయానికి తన వంతు మద్దతును అందించినట్లైంది.

## రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి

## ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

ఈ సమయంలో, వారిపై భారం పడింది ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు ఇప్పుడు తగ్గుముఖం పట్టబోతున్నాయి. 2019 ఫిబ్రవరిలో 6.25 శాతంగా ఉన్న వడ్డీ రేట్లు మెల్లిగా తగ్గుతూ 2020 మే నెల నాటికి 4 శాతానికి చేరాయి. ఈ రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత కనిష్ఠ వడ్డీ రేటు.అప్పటి నుంచి పెరుగుతూ వచ్చి 2023 ఫిబ్రవరి నాటికి 6.5 శాతానికి చేరి, అక్కడే ఉండిపోయాయి. ఈరోజు ఆర్బీఐ వడ్డీ




రేట్లను మళ్లీ పావు శాతం తగ్గించి 6.25 శాతానికి తీసుకొచ్చింది. దీంతో ఐదేళ్లుగా ఉపశమనం కోసం ఎదురుచూస్తున్న వాళ్లకు ఇది ఊరటనిచ్చింది.2020 మార్చి నుంచి 2022 జూన్ మధ్య బ్యాంకులు కూడా విపరీతమైన స్థాయిలో రుణాలను ఇచ్చాయి. వడ్డీ రేట్లు తక్కువగా ఉండడంతో జనం కూడా హౌసింగ్ లోన్లు తీసుకున్నారు. ఇక అప్పటి నుంచి పెరుగుతూ వచ్చిన రుణాలతో ఈ టైమ్‌లో ఇళ్లు కొన్నవాళ్లపై తీవ్రమైన భారం పడిందని నిస్సందేహంగా చెప్పొచ్చు.ఉదాహరణకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 2021 అక్టోబర్ - 2022 జూన్ మధ్యకాలంలో హౌసింగ్ లోన్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండేది. ఆ తర్వాత పెరిగి ఇప్పుడు 9.2 శాతానికి చేరింది. నికరంగా 2.5 శాతం వడ్డీ రేట్ల పెంపుతో లోన్ తీసుకున్న వాళ్లపై తీవ్రమైన భారం పడింది.ఇరవై ఏళ్ల గరిష్ఠ టెన్యూర్ పెట్టుకున్న వాళ్లకు నెలనెలా రూ.5 వేల నుంచి రూ.6 వేల అదనపు భారం ఈఎంఐల రూపంలో పడింది.ఉదాహరణకు, రూ.50 లక్షల హౌసింగ్ లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే.. వడ్డీ రేట్లు 7 నుంచి 9 శాతానికి పెరిగినప్పుడు ఎంత భారం పడిందో ఓ అంచనాగా ఇక్కడ చూడొచ్చు.

## హోమ్‌లోన్ వడ్డీ భారాన్ని తగ్గించుకోవడం ఎలా ?

## ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్ ?

ఇప్పుడు హౌసింగ్ లోన్, పర్సనల్ లోన్ తీసుకున్న వాళ్లంతా ఆత్రుతగా ఎదురుచూసే అంశం తమ ఈఎంఐలపై పడే ప్రభావం.వడ్డీ రేటు తగ్గింది పావు శాతమే కదా అనుకోవచ్చు. కానీ, దీర్ఘ కాలంలో ఇది లక్షల రూపాయలను ఆదా చేస్తుంది. నెలవారీగా చూసుకుంటే రూ.600 నుంచి రూ.1200 వరకూ మాత్రమే తగ్గింది అనుకోవచ్చు. కానీ పదిహేనేళ్లు, ఇరవై ఏళ్ల కాలపరిమితి గల హౌసింగ్ లోన్ ఉన్నవాళ్లకు ఇది ఎంతో ప్రయోజనం కలిగించే అంశమే.20 ఏళ్ల పాటు చెల్లించే వడ్డీని కలిపి చూసుకుంటే ఆ ప్రభావం అర్థమవుతుంది.రూ.25 లక్షల గృహ రుణం తీసుకున్న వాళ్లకు సుమారు రూ.96 వేల వరకూ వాళ్ల టెన్యూర్‌లో కలిసొస్తుంది. అంటే, దాదాపు నాలుగైదు ఈఎంఐలు తగ్గినట్లే. (ఇవన్నీ ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారంగా చేసిన గణాంకాలు).

## వడ్డీ రేట్లు

ఆర్బీఐ నిర్ణయంతో హౌసింగ్ లోన్లతో పాటు పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ ఈఎంఐలు కూడా తగ్గబోతున్నాయి.అయితే, ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత బ్యాంకులు కూడా తగ్గిస్తేనే ఈ ప్రభావం



రుణగ్రహీతలపై ఉంటుంది. సాధారణంగా బ్యాంకులు రెపో రేటు ఆధారిత లోన్స్ ఇస్తుంటాయి కాబట్టి, తప్పనిసరిగా వడ్డీ రేట్లు తగ్గుతాయి.ఉదాహరణకు, ఆర్బీఐ రెపో రేట్ 6.75 శాతానికి, వాళ్ల మార్జిన్స్ 2.5 నుంచి 3.5 శాతం వరకూ జత చేర్చుకుని అడ్జస్టబుల్ హోమ్ లోన్ రేట్లుగా బ్యాంకులు చెబుతుంటాయి. ఇది ఫ్లోటింగ్ రేట్స్ వ్యవహారం. ఫిక్స్‌డ్ రేటును తీసుకుంటే రెండు, మూడేళ్ల పాటు ఇప్పుడున్న రేటు ఉంటుంది. తర్వాత మళ్లీ రెపో రేట్ ఆధారమైన అడ్జస్టబుల్ రేటుకే మారిపోతుందని గమనించాలి.ఇప్పుడు వడ్డీ రేట్లు తగ్గే సైకిల్ మళ్లీ మొదలైంది. మరో పావు శాతం లేదా అర శాతం వరకూ వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్ రంగాలకు ఊతమివ్వాలంటే వడ్డీ రేట్లు తగ్గించక తప్పని స్థితి.ఒకవేళ వడ్డీ రేట్లు తగ్గిస్తే, ద్రవ్యోల్బణం కూడా అదే స్థాయిలో పెరుగుతుంది. అయితే, ప్రస్తుతానికి వృద్ధి విషయంలో మాత్రమే ప్రభుత్వం దృష్టి సారిస్తోంది కాబట్టి ఆర్బీఐ ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో మరో అర శాతం వరకూ గరిష్ఠంగా వడ్డీ రేట్లను తగ్గించవచ్చు.

## ఇప్పటికే లోన్ తీసుకున్నవాళ్లు ఏం చేయొచ్చు?

నెలవారీగా చెల్లించే ఈఎంఐ భారాన్ని తగ్గించుకోకుండా లోన్ కాల పరిమితి తగ్గించుకోండి. దీనివల్ల రుణం త్వరగా తీరిపోతుంది. అధిక శాతం మంది రూ.25 లక్షల నుంచి రూ.75 లక్షల వరకూ గరిష్ఠంగా రుణం పొందినవాళ్లే ఉంటారు. అందుకే నెలవారీ ఈఎంఐలో వందలు మిగుల్చుకునే బదులు, కాల పరిమితిని తగ్గించుకుంటే ఎక్కువ ప్రయోజనం పొందొచ్చు.బ్యాంకులను సంప్రదించి ఎంసీఎల్ఆర్ సైకిల్ ఆధారంగానే రేట్లు తగ్గాయా? లేదా ఏదైనా మార్పులకు అవకాశం ఉందా అనేది తెలుసుకోండి. మీ సిబిల్ స్కోర్ బాగుంటే వడ్డీ మరింత తగ్గుతుందేమో అడగండి.ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మెరుగైన ఆఫర్ ఇస్తే లోన్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవడంపై ఆలోచించండి. ఇదే సమయంలో ప్రాసెసింగ్ ఫీజు సహా ఇతర ఖర్చులపై అవగాహన పెంచుకోండి.

## లోన్ కోసం చూస్తున్న వాళ్లు ఏం చేయొచ్చు?

హౌసింగ్ లోన్ కోసం బ్యాంకులతో ఎంక్వైరీలు మొదలుపెట్టొచ్చు. వడ్డీ రేట్లు ఇంకా తగ్గే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఫ్లోటింగ్ ఇంట్రస్ట్ రేట్‌తో లోన్ తీసుకోవడం మంచిది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లు తగ్గుతాయ్

వడ్డీ రేట్లు తగ్గడం అంటే, మనం తీసుకునే రుణాలపై మాత్రమే కాదు, మనం చేసే డిపాజిట్లపై కూడా తగ్గుతాయని గమనించాలి. అందుకే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా ఆర్బీఐ నిర్ణయం ప్రభావం చూపుతుంది. డిపాజిట్లపై కూడా వడ్డీ పావు నుంచి అరశాతం వరకూ తగ్గే అవకాశం ఉంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలనుకునేవారు గరిష్ఠ వడ్డీ రేట్ల దగ్గర చేసి, వడ్డీ రేటును లాక్ చేసుకోవచ్చు. బ్యాంకులు ఏ రేటు దగ్గర డిపాజిట్ తీసుకుంటాయో దాన్ని టెన్యూర్ పూర్తయ్యేంతవరకూ కొనసాగించాల్సి ఉంటుంది.ఇన్వెస్ట్ చేసే ఆలోచన ఉన్న వాళ్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు, కార్పొరేట్ బాండ్ల వంటివి పరిశీలించొచ్చు. ఏ పెట్టుబడిలో ఎంత రిస్క్ ఉంది, ఎంత ప్రయోజనం ఉంది అనే అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ బ్యాంకేతర సంస్థల్లో డిపాజిట్లు పెట్టేముందు మరింత జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి.

# రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ప్రకటించిన పన్ను నిబంధనల్లో మార్పులు మధ్య తరగతి ప్రజలకు కొంత ఊరట కల్పించాయని చెబుతున్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తన బడ్జెట్ ప్రసంగంలో ఆదాయపు పన్ను కొత్త శ్లాబ్‌లను ప్రకటించారు.ఇందులో 12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు. జీతభత్యాలకు ఈ పరిమితిని రూ.12 లక్షల 75 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు.



### మధ్య తరగతికి ఎంత ప్రయోజనం?

భారతదేశంలో మధ్య తరగతి అంటే వార్షిక ఆదాయం రూ. 5లక్షలు- 30 లక్షల వరకు (2020-21 ధరల ఆధారంగా) ఉన్న వారని అర్థం.పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ ప్రకారం.. ప్రస్తుతం (2025) దేశ జనాభాలో 40 శాతం మంది



మధ్య తరగతిలో ఉన్నారు. 2016లో ఇది 26 శాతంగా ఉంది.భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం డిమాండ్ కొరతను ఎదుర్కొంటోంది. వస్తు, సేవలను ఎక్కువగా వినియోగించే మధ్యతరగతి వారి చేతిలో డబ్బులు లేకపోవడంతో కొనుగోలు శక్తి దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ తగ్గిపోయింది. వినియోగంలో తగ్గుదలతో కంపెనీలు ఉత్పత్తిని పెంచడం లేదు, కొత్త పెట్టుబడులు పెట్టడం లేదు. ఇది ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతోంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 6.4 శాతం. గత నాలుగేళ్లలో ఇది అతి తక్కువ వృద్ధి. ఆర్థిక సర్వే 6.3 నుంచి 6.8 శాతం వృద్ధిని అంచనా వేస్తోంది. దీనిని మందగమనానికి సంకేతంగా పరిగణిస్తున్నారు.2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారతదేశం' (ఇది మోదీ ప్రభుత్వ లక్ష్యం) లక్ష్యాన్ని చేరుకోవాలంటే కనీసం 8 శాతం నిరంతర వృద్ధి అవసరం.

### ఆర్థిక వ్యవస్థకు ఎలా ప్రయోజనం?

మధ్యతరగతికి మరింతగా ఆదాయపు పన్ను మినహాయింపు ఇస్తే డిమాండ్ పెరుగుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థను మళ్లీ వేగంగా కదిలించేలా చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.వినియోగదారులపై అధ్యయనం చేసే ఆర్థికవేత్త రాజేశ్ శుక్లా మాట్లాడుతూ.."దిగువ మధ్యతరగతి ప్రజలు ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పన్ను శ్లాబ్ ద్వారా ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ఏటా రూ.70 నుంచి 80 వేలు పొందడం పెద్ద విషయం. ఈ డబ్బు వినియోగానికి బదులుగా పొదుపులోకి వెళ్లినా మంచి ప్రయోజనమే. ఎందుకంటే ఆ పొదుపు అంతిమంగా వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు."మధ్యతరగతి వారే వినియోగదారులు, ఉద్యోగులు, యజమానులు. డ్రైవర్లు, గృహ, ఇతర సహాయకుల సేవలనూ వారు తీసుకుంటారు. అందువల్ల, వారి చేతుల్లో ఆదా అయిన అదనపు డబ్బు ఈ సర్వీసులు అందించిన వారి దగ్గరికి వస్తుంది. తర్వాత ఈ డబ్బు మార్కెట్‌లోకి వస్తుంది. కాబట్టి, ఆదాయపు పన్నులో మరింత మినహాయింపు ఇచ్చే ప్రక్రియ మధ్యతరగతి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది" అని రాజేశ్ శుక్లా అన్నారు.అయితే మధ్యతరగతి ప్రజల జేబులకు ఉపశమనం కలిగించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రభుత్వ వ్యూహాన్ని కొందరు నిపుణులు విమర్శిస్తున్నారు.మధ్యతరగతి ప్రజలకు ప్రత్యక్ష పన్ను మినహాయింపు ఇవ్వడం కంటే పరోక్ష పన్ను రేట్లను తగ్గిస్తే డిమాండ్‌ను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో మాల్కం ఆదిశేషయ్య చైర్ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త అరుణ్ కుమార్ చెప్పారు.పేద వినియోగదారుడు కూడా పరోక్షంగా పన్ను చెల్లించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. దేశంలో చాలా వస్తువులు, సేవలపై విధించే పరోక్ష పన్ను రేట్లు 28 శాతం వరకు ఉన్నాయన్నారు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ "సుమారు 140 కోట్ల జనాభాలో 9.5 కోట్ల మంది మాత్రమే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారు. వారిలో 6 కోట్ల మంది జీరో రిటర్న్‌లు దాఖలు చేస్తున్నారు. కాబట్టి కేవలం 3.5 కోట్ల మందికి మాత్రమే పన్ను మినహాయింపు మార్కెట్లో డిమాండ్‌ను అంతగా పెంచదు." అని అన్నారు."ఢిల్లీలో మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున మధ్యతరగతి వర్గాలకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే దిశగా ప్రభుత్వం ఇలా చేసింది" అని అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

### 'పరోక్ష పన్నులో ఉపశమనం ఇవ్వాలి'

దేశంలో జీఎస్టీ వసూళ్లు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంటే పరోక్ష పన్నుల ద్వారా ప్రజల జేబుల నుంచి ప్రభుత్వానికి మరింత సొమ్ము చేరుకుంటోంది. 2023 డిసెంబర్‌తో పోలిస్తే 2024 డిసెంబర్‌లో 7.3 శాతం పెరిగి రూ.1.77 లక్షల కోట్లకు చేరుకుంది.జీఎస్టీ రూపంలో అధిక పరోక్ష పన్ను ప్రభావం సాధారణ వినియోగదారుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. అంటే, పెరుగుతున్న ధరల కారణంగా వినియోగదారులు తక్కువ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.దేశంలో చాలా వినియోగ వస్తువులు, సేవలపై జీఎస్టీ రేటు 18 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉంది. దీంతో ఈ వస్తువులు ఖరీదైనవిగా మారుతున్నాయి. నిత్యవసర వస్తువుల అమ్మకాలపై ప్రభావం పడుతోంది.ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పించే అవకాశం ఉన్న రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులను పెంచాలని అరుణ్ కుమార్ సూచిస్తున్నారు."వీటిలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ప్రజలకు డబ్బు అందుతుంది. సామాన్యుల చేతుల్లో ఆదా చేసిన ఈ డబ్బు మార్కెట్లోకి వచ్చి డిమాండ్‌ను పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుంది. మధ్యతరగతికి ఉపశమనం ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారం కాదు" అని అరుణ్ కుమార్ వివరించారు.



# ఒక్క రోజే బ్రేక్.. మళ్లీ పైకి లేచిన పసిడి!



దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

### తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,450, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,670 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి.

### ఇతర ప్రాంతాల్లో..

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,820 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,960 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున పెరిగాయి.చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,670 వద్ద కొనసాగుతున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

### వెండి ధరలు

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ. 99,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.

# ఎల్ఐసీకి మంచి లాభాలు.. ఎగిసిన రాబడి

బీమా రంగ పీఎస్‌యూ దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(%బా×జ%) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్ డిసెంబర్‌లో కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం ఎగసి రూ. 11,056 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ. 9,444 కోట్లు మాత్రమే ఆర్జించింది. అయితే నికర ప్రీమియం ఆదాయం రూ. 1,17,017 కోట్ల నుంచి రూ. 1,06,891 కోట్లకు క్షీణించింది.ఈ బాటలో మొత్తం ఆదాయం సైతం రూ. 2,12,447 కోట్ల నుంచి రూ. 2,01,994 కోట్లకు వెనకడుగు వేసింది. నిర్వహణా వ్యయాలు రూ. 18,194 కోట్ల నుంచి రూ. 14,416 కోట్లకు తగ్గాయి. నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) 2024 డిసెంబర్‌కల్లా 10 శాతం బలపడి రూ. 54,77,651 కోట్లను తాకాయి. బీమా సఖి యోజన పథకంలో భాగంగా ఇప్పటివరకూ 1.25 లక్షల మంది మహిళలు రిజిస్టరైనట్లు ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మొహంతీ వెల్లడించారు. బీమా సఖిగా 70,000 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఎన్ఎస్ఈలో 2 శాతం క్షీణించి రూ. 811 వద్ద ముగిసింది.

### ఫోర్టిస్ హెల్త్‌కేర్ లాభం జూమ్

దేశవ్యాప్తంగా ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఫోర్టిస్ హెల్త్‌కేర్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఆకర్షణీయమైన పనితీరు చూపించింది. నికర లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చిచూసినప్పుడు 89 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.134 కోట్లుగా ఉండడం గమనార్హం. బెంగళూరులోని రిచ్‌మండ్ రోడ్ హాస్పిటల్‌ను విక్రయించడం రూపంలో వచ్చిన రూ.23.5 కోట్లు కూడా లాభాల్లో కలసి ఉన్నట్టు సంస్థ తెలిపింది.ఆదాయం ఇదే కాలంలో రూ.1,680 కోట్ల నుంచి రూ.1,928 కోట్లకు చేరింది. వ్యయాలు సైతం రూ.1,515 కోట్ల నుంచి రూ.1,696 కోట్లకు పెరిగిపోయాయి. "క్యూ3లోనూ సానుకూల పనితీరును కొనసాగించాం. మా కన్సాలిడేటెడ్ ఆదాయంలో ఆస్పత్రుల వ్యాపారం 84 శాతం సమకూర్చింది"అని ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఎండీ, సీఈవో అశుతోష్ రఘువంశీ తెలిపారు. ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఆర్థోపెడిక్స్, రీనల్‌సైన్సెస్‌తో కూడిన స్పెషాలిటీ విభాగం నుంచే 62 శాతం ఆదాయం వచ్చినట్టు చెప్పారు. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్సీలో ఈ షేరు 0.8% నష్టపోయి రూ.646 వద్ద ముగిసింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332